---

బంతీ చామంతీ ముద్దాడుకున్నాయిలే... / మల్లె మందారం పెళ్ళాడుకున్నాయిలే...

నిద్దరనే సెలవడిగి, ఇద్దరినీ కలవమని.. ॥ 2 ॥

బంతీ చామంతీ ముద్దాడుకున్నాయిలే...

తేనెవాగుల్లో మల్లెపూలల్లె, తేలిపోదాములే... / గాలివానల్లో మబ్బు జంటల్లె, రేగిపోదాములే...

విసిరే కొసచూపే... ముసురై పోతుంటే... / ముసిరే వయసుల్లో మతి అసలే పోతుంటే...

వేడెక్కి గుండెల్లో తలదాచుకో... / తాపాలలో ఉన్న తడి ఆర్చుకో...

అకాశమంటే యదలో జాబిల్లి నీవే.. వెన్నెల్లుతేవే....

బంతీ చామంతీ ముద్దాడుకున్నాయిలే...

నిద్దరనే సెలవడిగి, ఇద్దరినీ కలవమని.. ॥ 2 ॥

బంతీ చామంతీ ముద్దాడుకున్నాయిలే...

తారత్తా తరర తరర... / తారత్తా తరర తరర...

పూత పెదవుల్లో ముద్దు గోరింక బొట్టు పెట్టిందిలే... / ఎర్ర ఎర్రంగ కుర్ర బుగ్గల్లో సిగ్గు తీరిందిలే......

వొదిగే మనసేదో ఒకటై పొమ్మంటే... / ఎదిగే వలపంతా, యదలొకటై రమ్మంటే...

కాలాలు కరగించు కౌగిళ్ళలో... / దీపాలు వెలిగించు నీ కళ్ళతో...

ఆమాట వింటే... కరిగే నా ప్రాణమంతా నీ సొంతమేలే...

బంతీ చామంతీ ముద్దాడుకున్నాయిలే... / మల్లె మందారం పెళ్ళాడుకున్నాయిలే...

నిద్దరనే సెలవడిగి, ఇద్దరినీ కలవమని.. ॥ 2 ॥

బంతీ చామంతీ ముద్దాడుకున్నాయిలే...

www.telugulyrics.org